జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం 04 సెప్టెంబర్ 2024



**ఇమ్మడి తిరుపతిరావు దమ్మున్న లీడర్.**

సీఎంకు పరిచయం చేసిన పొంగులేటి.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి.

**మృతిచెందిన అశ్విని సోదరుడికి ఉద్యోగం.**

**కుటుంబానికి ఇల్లు, ఆర్థికంగా చేయూత.**

**కుటుంబానికి అండగా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి.**

**కారేపల్లి, సెప్టెంబర్ 3,ప్రజాజ్యోతి:**

బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మృతి చెందిన యువ వ్యవసాయ శాస్త్రవేత్త అశ్విని సోదరుడికి ఉద్యోగం, కుటుంబానికి ఇల్లు, సమకూరుస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనముల రేవంత్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా సింగరేణి మండలం గంగారాం తండాకు చెందిన యువ వ్యవసాయ శాస్త్రవేత్త నునావత్ అశ్వినికి ఈ నెల ఒకటో తారీకు ఆదివారం ఢిల్లీలో సెమినార్ ఉన్నందువలన ఆ సెమినార్కు హాజరయ్యే క్రమంలో ఆదివారం తెల్లవారుజామున సుమారు - మిగతా8లో











# బీఆర్ఎస్ నేతలపై దాడి

## ఖండించిన కేటీఆర్





# అధైర్యపడకండి.. ప్రభుత్వం అండగా ఉంటుంది

**ముందస్తు చర్యల వల్ల మూడు వేల మందిని రక్షించాం**

**వరద ప్రాంతాలల్లో ఆహారం, త్రాగునీరుకు ఏలోటు రావద్దు**

**రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 3, ప్రజా జ్యోతి :**

భారీ వర్షాలకు వరదల్లో సర్వం కోల్పోయి కష్టాల్లో ఉన్న బాధితులకు అండగా నిలిచేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటించారు వరద మిగిల్చిన విషాదం చూసి తాను చెల్లించి పోయారు, ప్రకృతి విలయంలో నష్టపోయిన కుటుంబాలన్నిటిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదేనని భరోసా ఇచ్చారు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం తిరుమలాయపాలెం మండల పరిధిలోని రాకాసి తండా, బంధంపల్లి, బీరోలు ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలిచి గ్రామస్తులతో మాట్లాడి ఓదార్చారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకోగా అధైర్య పడొద్దు అండగా ఉంటానని - మిగతా8లో

# బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని సీఎంకు వినతి.భూక్యా వీరభద్రం.

కారేపల్లి, సెప్టెంబర్ 3, ప్రజా జ్యోతి: ఆకేరు వరదలో మృతి చెందిన సింగరేణి మండలం గంగారం తండాకు చెందిన నూనావత్ మోతిలాల్, యువ శాస్త్రవేత్త డాక్టర్ నునావత్ అశ్వినిల కుటుంబాన్ని ప్రభుత్వపరంగా పూర్తిగా ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, వైరా నియోజకవర్గ ఇన్చార్జి, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. గంగారం తండాకు చెందిన నూనావత్ మోతిలాల్, ఆయన కూతురు యువ శాస్త్రవేత్త అశ్విని చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం భూక్యా వీరభద్రం సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడారు.సింగరేణి మండల కేంద్రంలో ప్రజలకు వైద్య అవసరాల నిమిత్తం 50 పడకల ఆసుపత్రిని మంజూరు చేయాలని, మండలంలో పోడు భూములు సాగు చేస్తున్న రైతులకు హక్కు పత్రాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా అకాల వర్షంతో నష్టపోయిన



రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. నరేంద్ర, మండల నాయకులు వజ్జా రామారావు ,బాణోత్ బన్సీలాల్, దాసరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



## కుటుంబ ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్ వి కన్నాన్

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 3, ప్రజా జ్యోతి: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. మంగళవారం కమీషనర్, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి నగరంలోని మంచికంటినగర్ వరద ప్రభావిత ప్రాంతంలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి వరద బాధితులను పరామర్శించారు. నష్టాన్ని చూసిన కమీషనర్ వారికి ఏమేం కావాలో అడిగి తెలుసుకున్నారు. మొబైల్ హెల్త్ బృందాలను ఏర్పాటుచేసినట్లు, ఇంటింటికి మొబైల్ బృందాలు తిరిగి, ఆరోగ్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాయని ఆయన అన్నారు. కమీషనర్ ఈ సందర్భంగా మొబైల్ బృందాల పనితీరును పరిశీలించారు. అనంతరం జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. వరదల కారణంగా వ్యాధుల బారిన పడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు





నిరంతరం అందుబాటులో ఉండి, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను కమీషనర్ ఆదేశించారు. వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ పర్యటన సందర్భంగా నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, డిప్యూటీ డిఎం%హెచ్ఓ డా. సైదులు, జిల్లా ప్రధాన ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఆం ఎంఓ డా. రాంబాబు, అధికారులు, వైద్యాధికారులు, పాల్గొన్నారు.

# వరద బాధితులకు మిల్లర్ అసోసియేషన్ విరాళం

ఖమ్మం, సెప్టెంబర్ 3 ప్రజాజ్యోతి: జిల్లాలో భారీ వర్షాలు, వరదలతో నిరాశ్రయులైన కుటుంబాలను ఆదుకోవాలని మంత్రి, కలెక్టర్ (సివిల్ సప్లైస్) ల సూచన మేరకు జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మ రాజేశ్వర రావు జవ్వాజి నగేష్ లు రూ. 5 లక్షల విలువ చేసే 100 క్వింటాళ్ల సాంబమసూరి బియ్యాన్ని 1500 సంచులలో వరద బాధితుల కుటుంబాలకు పంపిణీ చేయుటకు కలెక్టరేట్ లో మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ట్రెజరర్ చలువాది నగేష్, బొమ్మ మధు, అర్జున్ రావు, అచ్యుత్ రావు, గణపతి రావు తదితరులు పాల్గొన్నారు.



# సహాయక చర్యలు ముమ్మరం చేయండి



## కలెక్టర్ కు సూచించిన ఎంపీ రఘురాం రెడ్డి

## కవిరాజ్ నగర్ లో పర్యటన

ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 3, ప్రజా జ్యోతి: వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు సూచించారు. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు తో కలిసి మంగళవారం నగరంలోని 47వ డివిజన్ కవిరాజ్ నగర్ లో విస్తృతంగా పర్యటించారు. బురదలోనే ఇంటింటికీ తిరిగి వరద బాధితులను పరామర్శించారు. సమాచారం తెలుసుకున్న కలెక్టర్ ఆ ప్రాంతానికి వచ్చి ఎంపీ ని కలవగా.. ఫైరింజన్ ల ద్వారా వీధుల్లో బురదను శుభ్రం చేయి%శీ%చాలాని సూచించారు. తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. నిరంతరం క్షేత్ర స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి..ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, యువజన నాయకుడు ఉత్తేజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా పునరుద్ధరణ పనులు

## - సూపెరింటెండింగ్ ఇంజనీర్ సురేందర్





ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 3, ప్రజా జ్యోతి:గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పలు చోట్ల స్తంబాలు విరిగి పడడం, ట్రాన్స్ఫార్మర్లు నీటిలో మునిగిపోవడం, ట్రాన్స్ఫార్మర్ల గద్దెలు , ఇన్సులేటర్లు దెబ్బతినడం వలన విద్యుత్ అంతరాయాలు తీవ్రంగా జరగడం పట్ల ఖమ్మం సర్కిల్ పరిధిలో వేగంగా విద్యుత్ పున్నరుద్ధరణ పనులు చేపట్టడం జరిగిందని సూపెరింటెండింగ్ ఇంజనీర్ సురేందర్ తెలిపారు . ఈ సందర్బంగా సూపెరింటెండింగ్ ఇంజనీర్ సురేందర్ మాట్లాడుతూ ... విద్యుత్ సరఫరా లో ఎక్కడ అంతరాయాలు లేకుండా సిబ్బంది అహోరాత్రులు శ్రమించి యుద్ధప్రాతిపదికన పున్నరుద్ధరణ పనులు చేపట్టామని , ఎక్కడ కూడా అంతరాయాలు లేకుండా సరఫరా అందించామన్నారు . పక్క డివిజన్ లో ఉన్న సిబ్బంది ని కూడా పిలిపించుకొని పున్నరుద్ధరణ పనులు చేపట్టడం జరిగిందని చెప్పారు . కొన్ని చోట్లా నీళ్లలో గృహాలు మునగడం చేత వారికి కరెంట్ సరఫరా అందించలేకపోతున్నామని , కారణం తడిగా ఉండటం చేత షాక్ కు గురైయ్యే ప్రమాదం ఉందని అన్నారు . వర్షాన్ని, వరదలను సైతం లెక్కచేయకుండా చాలా సాహసోపేతంగా సిబ్బంది పనిచేస్తున్నారని ఈ సందర్భాంగా వారిని అభినందించారు . ఏజెన్సీలు అందుబాటులో బాటులో ఉన్నాయని అన్నారు . సరిపడా మెటీరియల్ ఉందని వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగుండా ఉండేందుకు మరింత అప్రమత్తంగా సిబ్బంది ఉండాలన్నారు. పునరుద్ధరణ పనులు చేసేటప్పుడు సిబ్బంది తప్పనిసరిగా స్వీయ జాగ్రత్తలు పాటించాలన్నారు. వినియోగదారులు విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలని , విద్యుత్ స్తంభాలు, ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోరాద్దన్నారు . స్వీయ నియంత్రణ ముఖ్యమని ఎట్టి పరిస్థితుల్లో స్వయంగా విద్యుత్ మరమ్మతులు చేప్పట్టరాదని కోరారు . గుర్తింపు ఉన్న ఎలెక్ట్రిషియన్ తో మాత్రమే స్విచ్ బోర్డు లను , వైర్లను రిపేర్లు చేసుకోవాలని సూచించారు . విద్యుత్ పట్ల జాగ్రత్త వహించండి. ప్రమాదాలు కొని తెచ్చుకోకండి అన్నారు .

# ఆంజనేయ స్వామి ఆలయంలో ముువ్వా అనుచరులు పూజలు.





శుక్రవారం జన్మదినం సందర్భంగా పూజలు... అన్నదానం.

సత్తుపల్లి సెప్టెంబర్3 ప్రజా జ్యోతి.: తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు వచ్చే శుక్రవారం జన్మ దినం సందర్భంగా మంగళవారం పట్టణ శివారులోని మెట్ట ఆంజనేయస్వామి ఆలయంలో మువ్వా అనుచరులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో 108 తమలపాకుల తోటి ఆకు పూజ, హనుమాన్ చాలీసా, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే శుక్రవారం చైర్మన్ జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, వారి యోగక్షేమాల కోసం, ఈ పూజలు, అన్నదానాలు ఏర్పాటు చేశాము, ముందు ముందు ఇంకా ఉన్నత స్థాయిలోకి వెళ్లి ప్రజలకు మరిన్ని సేవ చేయాలని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ మట్టా ప్రసాద్, దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) నాని, సాయి, కిరణ్, మధు, కోటేశ్వరరావు, నాగరాజు, రాజేష్, కృష్ణ, నాగేందర్ రెడ్డి, సింహ, సతీష్, రాజేష్, రాజా, వెంకట్రామయ్య, భాస్కర్, కిషోర్, భక్తులు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖాన ముందు రోగుల ఆందోళన




ఖమ్మం సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి. 25వ డివిజన్ హరిజన వాడ లో ఉన్న బస్తీ దవాఖాన ముందు మంగళవారం చూపించుకోవడానికి వచ్చిన రోగులు ఆందోళనకు దిగారు . విష జ్వరాలు విజృంభిస్తున్న తరుణంలో ఎటువంటి మందులు అందకపోవడం చాలా బాధాకరమని అలాగే షుగర్ , బిపి మొదలగు వ్యాధులకు సంబంధించిన మందులను ప్రభుత్వం సరఫరా చేయకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు . ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్తే వేల రూపాయలు ఖర్చు అవుతున్నాయని బస్తీ దవాఖాన్ కు నిరు పేదలు వస్తే ఈ విధంగా ఇబ్బందులకు గురి చేయడం సరేంది కాదన్నారు . ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాల కంటే ప్రజలకు ఆరోగ్యం అందించడం అతి ముఖ్యమైందని దీనిని నిర్లక్ష్యం చేయడం గమనార్ధమన్నారు .

# యువ శాస్త్రవేత్త మృతికి నివాళులర్పించిన సీఎం





ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 3, ప్రజా జ్యోతి: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కారేపల్లి మండలం గేట్ కారేపల్లి గంగారం తండా లో ఆదివారం వరద ప్రమాదంలో మృతి త్చెందిన నూనావత్ మోతిలాల్, ఆయన కుమార్తె యువ శాస్త్రవేత్త నూనావత్ అశ్విని చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, దేశం ఒక యువ శాస్త్రవేత్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# ఒక్క రైతుకు అన్యాయం జరగవద్దు.

## నియోజకవర్గ అధికారులతో రివ్యూ...ఎంఎల్ఏ మట్టా.

## నష్టపోయిన పంటను నివేదిక తయారు చేయండి.



సత్తుపల్లి సెప్టెంబర్3 ప్రజా జ్యోతి. : ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో, నియోజకవర్గం లో అధికారుల తోటి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్థానిక క్యాప్ కార్యాలయంలో రివ్యూ సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం మొత్తంలో ఎంత పంట నష్టం జరిగింది, ఏమైనా ఇల్లులు దెబ్బ తిన్నాయా, వరదల వల్ల ఇంకా ఏమైనా నష్టాలు జరిగితే వెంటనే నివేదిక తయారు చేయాలని, నియోజకవర్గంలో నష్టపోయిన వారికి ఏ ఒక్కరికి అన్యాయం జరగవద్దు అని, క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికను తయారుచేసిందించాలని ఆమె కోరారు. చెరువులు వాగులు, కాలువలు, ఏమైనా గండి పడ్డా ,చెక్ డ్యాములు కొట్టుకు పోయినా, కరెంటు సంబంధించి ఏమైనా డ్యామేజ్ జరిగినా, తక్షణమే మరమ్మత్తులు చేపట్టి నష్టాన్ని అంచనా వేయాలని సూచించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో వుండి వారికి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించి ఎట్టి పరిస్థితుల్లో ప్రాణ నష్టం జరగకుండా చూడాలన్నారు. ఈ వర్షా ప్రభావం వల్ల అంటు వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయి, కాబట్టి ఉచిత మెడికల్ క్యాంపులు పెట్టి జ్వరాలను, సీజనల్ వ్యాధులను అరికట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 5 మండలాల తాసిల్దార్ లు, ఎంపీడీవోలు జలవనరుల శాఖ పంచాయతీరాజ్ , విద్యుత్ శాఖ వ్యవసాయ శాఖ, మున్సిపాలిటీ సిబ్బంది, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు దోమ ఆనందబాబు, భాగం నీరజ చౌదరి, దొడ్డ శ్రీనివాసరావు, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, రఫీ ,కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, ఇమ్మినేని ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బియ్యం, సరుకులు అందజేసి.. ప్రజలకు బాసటగా నిలిచిన ఎంపీ

## కస్నాతండా, వాల్యాతండాల్లో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి విస్తృత పర్యటన

## వరదలకు ధ్వంసమైన ములకలపల్లి బ్రిడ్జి, దెబ్బతిన్న పంటల పరిశీలన





ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 3 ప్రజాజ్యోతి: ఇటీవలి వరదలతో ఆకేరు ఉప్పొంగి.. ఇళ్లలోకి వరద చేరగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబుతో కలిసి కస్నాతండా, వాల్యాతండా ల్లో ఇంటింటికీ వెళ్లి.. పరిస్థితిని తెలుకున్నారు. ప్రజలకు బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి బాసటగా నిలిచారు. పలుచోట్ల బాధితులకు భోజనాలు అందజేశారు. ఆకేరు ఉధృతి ఒక్కసారిగా పెరిగి.. వరద ముంచెత్తిందని, కట్టు బట్టలతో బయట పడ్డామని స్థానికులు వివరించారు. ఈ సదర్భ%శీ%గా ఎంపీ రఘురా%శీ% రెడ్డి మాట్లాడుతూ..ధైర్యంగా ఉండాలని, అన్ని రకాలుగా అండగా ఉంటామని అభయమిచ్చారు. వాల్యాతండా వద్ద కొట్టుకుపోయిన బ్రిడ్జిని, దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, కొప్పుల చంద్రశేఖర్, యువజన నేత ఉత్తేజ్ నాయక్, పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడవద్దు ప్రభుత్వ అండగా ఉంటుంది








ఖమ్మం, సెప్టెంబర్ 3, ప్రజా జ్యోతి: మున్నేరు వరద ముంపు ప్రాంతాలు బొక్కలగడ్డ, మంచికంటి నగర్, వెంకటేశ్వర నగర్, బతుకమ్మ ఘాట్ రోడ్డు, ప్రకాష్ నగర్, మోతీనగర్, వినాయక ఘాట్, కాలువకట్ట లలో చేపడుతున్న సహాయక చర్యలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి మంగళవారం తనిఖీలు చేశారు. కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ పరిస్థితులను పరిశీలిస్తూ బాధితులకు ధైర్యం కల్పించారు. అధైర్య పడవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ ఇంటింటికి తిరిగి బాధితుల నష్టాన్ని, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలు, వరదలు సృష్టించిన కష్టాలను కన్నీళ్ల చూస్తున్నట్లు, వాటినుండి సాధ్యమైనంత ఉపశమనం కల్గించేందుకు దగ్గరికి వచ్చామని వరద ముంపు బాధితులకు భరోసా ఇచ్చారు. కాలనీలలోని ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు అందిస్తున్నామన్నారు. వీధులలో పేరుకుపోయిన బురదను శానిటేషన్ సిబ్బందితో శుభ్రపరుస్తున్నట్లు తెలిపారు. ఇళ్లలలో తడిచిన బియ్యం, నిరుపయోగమైన వస్తువులను ట్రాక్టర్లతో ఎత్తివేసే పనులు జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముంపు ప్రాంత నిరాశ్రయులకు తక్షణమే నిత్యవసర సరుకులు, దుప్పట్ల పంపిణీకి ఏర్పాటు పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. ఆస్తి నష్టం అం చనాలు తయారు చేసేందుకు అధికారుల బృందం ప్రత్యేకంగా తిరుగుతు న్నారని, తక్షణ పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తె లిపారు. ప్రకృతి నష్టంతో జరిగిన ప్రమాదం కాబట్టి అందోళన చెంద`వద్దని, సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టామని ప్రజలకు ధైర్యాన్ని కల్పించారు. కలెక్టర్ మున్నేరు ప్రవాహం ను పరిశీలించారు. పైన నుండి వచ్చే వరదను అంచనా వేయాలని అధికారులకు అదేశించారు. అధి కారులు అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు వెన్నుదన్నుగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఖమ్మం రూరల్ లో బాధితులను పరామర్శించిన ప్రసాద్ రెడ్డి

**నాయకన్ గూడెంలో యాకుబ్ కుటుంబానికి పరామర్శ**

**బుద్ధారంలో బ్రిడ్జి, రోడ్డు మరమ్మత్తుల కోసం ఆర్ అండ్ బి ఎస్ఈకి వినతి**





ఖమ్మ రూరల్,సెప్టెంబర్ 3, ప్రజా జ్యోతి: ఖమ్మం రూరల్ లోనూ బాధిత కుటుంబాలకు భరోసా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో మంగళవారం పర్యటించారు. భారీ వర్షాలకు అతలాకుతలమైన గ్రామాలను సందర్శించారు. కూసుమంచి మండలంలో నాయకన్ గూడెం, నర్సింహుల గూడెం, పెరిక సింగారం, కూసుమంచి గ్రామాలను, నేలకొండపల్లి మండలంలో బుద్ధారం, కట్టుకాచారం గ్రామాలను, ఖమ్మం రూరల్ మండలంలో జలగంనగర్, కరుణగిరి పరిసరా ప్రాంతాలను సందర్శించారు. వరద బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాయకన్ గూడెంలో వరదల్లో కొట్టుకుని పోయిన యాకుబ్ కుటంబాన్ని పరామర్శించారు. అతని భార్య ఆచూకీని వీలైనంత త్వరగా గుర్తించాలని అధికారులను కోరారు. నేలకొండపల్లి బుద్ధారంలో వర్షాలకు కొట్టుకుని పోయిన బ్రిడ్జి, రోడ్డు పనులను వీలైనంత త్వరగా మరమ్మత్తులు చేయించాలని ఫోన్ ద్వారా కోరారు. కట్టుకాచారంలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వరదలు కారణంగా నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలి



**ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయిల నష్ట పరిహారాన్ని అందించాలి**

**జనసేన పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇంచార్జి రామకృష్ణ మిరియాల**

ఖమ్మం సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి. : ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇంచార్జి రామకృష్ణ మిరియాల మాట్లాడుతూ భారీ వరదల కారణంగా అనేక కుటుంబాలు కట్టుబట్టల తో రోడ్డున పడ్డ పరిస్థితి . బాధితులకు సహాయం అందించడంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలం అయింది. బాధితులకు కనీసం మంచి నీరు, ఆహారం కూడా అందించలేని పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం వుంది. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ప్రజలకు అండగా నిలబడాలి, వరదల్లో సర్వం కోల్పోయిన ప్రతి కుటుంబానికి రెండు లక్ష రూపాయలు నష్ట పరిహారం అందించాలి,ఇల్లు కోల్పోయిన కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలి, చనిపోయిన వ్యక్తుల కుటుంబ సభ్యులకు 25 లక్షలు ఇవ్వాలి, వారి కుటుంబాలు కోలుకునే వరకు నిత్యావసర సరుకులను అందించాలి అని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర ఉపాధ్యక్షులు బానోత్ దేవేందర్,తుడుం ఉత్తమ్ రాజు, రఘునాథపాలెం మండల అధ్యక్షులు సచ్చు శ్రవంత్ కన్నా, మధిర నాయకులు డేవిడ్, నగర కార్యదర్శి రచ్చ నాగరాజు, గంగాధర్, మాలిక్ పాల్గొన్నారు .

# సింహాగర్జన సభను జయప్రదం చేయండి.



ఏన్కూర్, సెప్టెంబర్ 3. ప్రజా జ్యోతి : ఈ నెల 9వ తేదీన ఇందిరా పార్క్ వద్ద జరిగే గిరిజన సింహ గర్జన సభను విజయవంతం చేయాలని సేవలాల్ సేన జిల్లా అధ్యక్షుడు బాణోత్ శ్రీకాంత్ నాయక్ కోరారు. మంగళవారం ఏన్కూర్ లో సేవాలాల్ సేన 10వ ఆవిర్భావ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కొత్త ప్రభుత్వాన్ని మన గళం, మన బలం, మన ఐకత్వం, మన రిజర్వేషన్ల, మన పేదరికం, మన కష్టం, మన పవర్ చూపించేవిధంగా కదిలి రావాలని కోరారు. అన్ని రంగాల్లో గిరిజనులకు సమానత్వం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ శ్రీకాంత్ నాయక్ సేవాలాల్ సేన కార్మిక సేన జిల్లా అధ్యక్షులు నాయక్ విద్యార్థి సేన వైరా డివిజన్ అధ్యక్షులు ఇస్లావత్ చందు నాయక్ గోపీ నాయక్, బిచ్చు నాయక్,గోపి నాయక్, వినోద్ నాయక్, కృష్ణ,ప్రియా బాయి, లక్ష్మీబాయి, తన్మయిబాయి, శ్రీ సౌగంధికా బాయి,యువసేన నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధికి పదివేలు విరాళం అందించిన భాగం నాగేశ్వరరావు



బోనకల్, సెప్టెంబరు 03, ప్రజా జ్యోతి: ఖమ్మం జిల్లాలో తుఫాను కారణంగా ముంపుకు గురైన ప్రాంతాలను క్షేత్ర స్థాయిలోపరిశీలించ టానికి వచ్చిన తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బోనకల్ మండలం గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం నాగేశ్వరరావు గురువారం ఖమ్మంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కలిసి తన తండ్రి భాగం నాయుడు,చెల్లెలు బాలినేని విమల జ్ఞాపకార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి పదివేల రూపాయలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరావుల సమక్షంలో అందజేయడం జరిగింది.ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం అందించిన భాగం నాగేశ్వరావును జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులతో పాటు పలువురు అభినందించినారు.

## నాగులవంచ టిఆర్ఎస్ ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతులు..





చింతకాని... సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి : గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు బోనకల్ నుంచి ఖమ్మం వెళ్లే ప్రధాన రహదారి లో నాగలవంచ దగ్గర పూర్తిగా దెబ్బతినడంతో రాకపోకలు నిలిచిపోయాయి ఒకవైపు బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతుండటంతో పక్కన వేసిన లుఫ్ రహదారి మొత్తం వరద బీభత్సానికి కొట్టుకుపోయి పూర్తిగా ధ్వంసమై గుంతలు ఏర్పడ్డాయి దీంతో ప్రయాణికులు రాకపోకలు నిలిచిపోవడంతో నాగులవంచ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతుల పనులు మంగళవారం చేపట్టినారు కనీసం ద్విచక్ర వాహనం వే ళ్లెందుకు వీలు లేకపోవడంతో రోడ్డుపై మట్టి ,రాళ్లతో గుంతలను పూడ్చి వాహనదారులు వెళ్లేందుకు రహదారుల ను చదును చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సిలువేరి సైదులు ,అంబటి వెంకటి, అంబటి సైదేశ్వర రావు, వంకాయలపాటి సత్యనారాయణ ,కొల్లి బాబు తదితరులు పాల్గొన్నారు

# అదుకోవాల్సిన సమయమిది...రాజకీయాలు తగవు

**1.10 లక్షల ఎకరాల్లో పంట నష్టం**

**నిరాశ్రయులైన 15వేల మంది**

**ప్రతి కుటుంబానికి రెండు లక్షల పరిహారం ఇవ్వాలి**

**ఎకరాకు రూ. 50వేలు తక్షణ సాయం అందించాలి.**

**జాతీయ విపత్తుగా గుర్తించాలి.**

**మీడియా సమావేశంలో సిపిఐ నేత భాగం**




ఖమ్మం, సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి: మునుపెన్నడు లేని రీతిలో ఖమ్మంజిల్లాను వరదలు ముంచేత్తాయని ఇదుకోవాల్సిన సమయంలో రాజకీయాలు తగవని జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. ప్రజలను ఆదుకునేందుకు మాత్రమే ప్రాధాన్యతనివ్వాలని సంఘటితంగా పోరాడి కేంద్రం నుంచి నిధులు రాబట్టాలని ఆయన సూచించారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాగం హేమంతరావు మాట్లాడుతూ ఆరు దశాబ్దాల కాలంలో ఏనాడు చవి చూడని విపత్తును ఖమ్మంజిల్లా చవిమాసిందన్నారు. ఖమ్మం నగరంతో పాటు వివిధ గ్రామాలలో 17 వేల కుటుంబాలు నిరాశ్రయులయ్యారన్నారు. సమాచార లోపం, అధికాం యంత్రాంగం, నిర్లక్ష్యం భారీ నష్టానికి కారణమైందని వేలాది మంది కట్టు బట్టలతో బయటపడ్డారని హేమంతరావు తెలిపారు. ముంపుకు గురైన ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు తక్షణ పరిహారంగా అందించాలని, నెల రోజులకు సరిపడ నిత్యావసర వస్తువులను ప్రభుత్వం అందించాని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పుస్తకాలు, బట్టలు అందించాలని, ల్యాప్టాప్ పొగొట్టుకున్న వారికి, ధృవపత్రాలు పొగొట్టుకున్న వారికి తక్షణం సాయం అందించాలన్నారు. ఖమ్మం జిల్లాలో ఆడు లక్షల ఎకరాలు సాగు చేస్తే 1.10 లక్షల ఎకరాల్లో మిర్చి, వరి, పత్తి, అపరాల పంటలు దెబ్బతిన్నాయని నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరాకు రూ. 50వేల ఆర్థిక సాయం అందించాలని హేమంతరావు డిమాండ్ చేశారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించిన తీరు అభినందనీయమన్నారు. పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యతనివ్వాలని, ఇప్పటికీ ప్రణజలు జ్వరం, చికెన్ గున్యా, డెంగీ వంటి వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని హేమంతరావు తెలిపారు. అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తక్షణం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కేంద్రం ప్రస్తుత పరిస్థితిని జాతీయ విపత్తుగా గుర్తించి ఆర్థిక సాయం అందించాలని హేమంతరావు కోరాడు. మదావత్ అనూష కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలన్నారు. మీడియా సమావేశంలో జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ మౌలానా, అమ్మూల జిరేందర్ రెడ్డి, ఎస్కి జానిమియా. జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీ పరిధిలో ముప్పుకు గురైన ప్రాంతాల వారికి ప్రభుత్వం తరపున సహాయం



**నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**

వైరా, సెప్టెంబర్ 03 ( ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్రంలో వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు ముంపున గురైనాయి దాంట్లో భాగంగానే వైరా నియోజకవర్గంలో మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డులు నీట మునిగి ముంపునకు గురైనాయి కావున వారిని తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించి వారికి ఎప్పుడు అందుబాటులో ఉండటం జరిగింది. అదే విధంగా ప్రభుత్వం ఆదేశాల వరకు వారికి నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది తక్షణమే వారికి సహాయ సహకారాలు అందించి వారు నాది కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదనూరు సీతారాములు, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, పాలేటి నరసింహారావు, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, కొప్పురావూరి శబరినాథ్, కౌన్సిలర్ డాక్టర్ దరెల్లి కోటయ్య, శీలం చంద్రశేఖర్ రెడ్డి, దర్జీ చెన్నారావు, వెంపటి రంగారావు, షేక్ అఫ్జల్, వైరా అసోసియేషన్ డాక్టర్స్, లైన్స్ క్లబ్ ఆర్గనైజేషన్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన కూసుమంచి ఎస్. ఐ జె. నాగరాజు





కూసుమంచి సెప్టెంబర్03 ప్రజా జ్యోతి : ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం నరసింహులగూడెం గ్రామపంచాయతీ సమీపంలోని నానూతండా హెచ్ పి పెట్రోల్ బంక్ నందు గాండ్ల చెరువు పెద్ద మోరి వాగును భారీ వర్షాల కారణంగా రోడ్లు గండిపడడం కారణంతో దూరప్రాంతాలకు వెళ్లే పది గ్రామ పంచాయతీల ప్రజలు రాకపోకల నుండి అవస్థలు పడుతున్నారు గత నాలుగు రోజుల నుండి దీన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకుని ఆర్ అండ్ బి అధికారులతో సమీక్షించి రహదారులను దగ్గరుండి మరమ్మత్తులు చేపించాలని కోరారు. ఈ సందర్భంగా కూసుమంచి మండల ఎస్.ఐ జె. నాగరాజు కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు బజ్జురి వెంకట్ రెడ్డి దగ్గరుండి జెసిబి సహాయంతో రాకపోకల రహదారిని నిర్మించి దూర ప్రాంతాల ప్రజలు క్షేమంగా తమ ఇంటికి చేరుకునేలాగా రోడ్ల నిర్మాణాన్ని రాకపోకలు మరమ్మత్తులు నిర్మించడం జరిగింది. రెండు జిల్లాల ప్రజలు పాలేరు నియోజకవర్గం ప్రజలు రాష్ట్ర మంత్రి పొంగులేటి. శ్రీనివాస రెడ్డికి కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.

# వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

### కూసుమంచి మండల వ్యవసాయ శాఖ అధికారి రామదుగు వాణి

కూసుమంచి సెప్టెంబర్03 ప్రజా జ్యోతి: కూసుమంచి మండలంలోని జుజ్జులరావు పేట మల్లేపల్లి గ్రామాలలో రుణమాఫీలో భాగంగా రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ నిర్ధారణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం మల్లేపల్లి గ్రామంలో అధిక వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలను మండల వ్యవసాయ అధికారిణి శ్రీమతి రామదుగు వాణి సందర్శించి అనంతరం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మరీ పత్తి దెబ్బ తినడం గమనించామని కావున రైతులు ఈ క్రింద సూచించిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వరిలో ప్రస్తుతం అధిక వర్షాలకు ఎక్కువగా ఉన్న నీటిని బయటకు పంపించాలి. ప్రస్తుత వాతావరణం లో అగ్గి తెగులు ఆశించే అవకాశం ఉన్నందున, గమనించినట్లయితే నివారణకు గాను, ట్రైసైక్లోజోల్ంమా%శీ%కోజెబ్ 2.5 గ్రా లేదా ఐసో ప్రో తయోలిన్ 1.5 మి. లి లేదా కాసుగామైసిన్ 2.5 మి.లి, లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.ముందస్తు నివారణ చర్యలో భాగంగా ఎకరానికి 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను నాటిన 10 నుండి 15 రోజుల మధ్య వేసుకోవడం ద్వారా కాండం తొలుచు పురుగు, ఉల్లి కోడును నివారించుకోవచ్చు. పత్తి చేలల్లో వర్షపు నీరు నిలవకుండా నిలిచిన నీటిని సాధ్యమైనంత త్వరగా తీసివేయాలి. అధిక వర్షాలకు పోషకాలు అడుగు పొరల్లోకి వెళ్తాయి కాబట్టి, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు తగ్గిన తరువాత ఎకరాకు 20–25 కిలోల యూరియా, 10 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ఎరువను మొక్కల మొదళ్ళలో 7–10 సెం.మీ దూరంలో పాదులుతీసి రసాయనిక ఎరువులను వేసి మట్టితో కప్పాలి. తద్వారా మొక్కలు సాధారణ స్థాయికి వస్తాయి.అధిక వర్షాలకు పసుపు రంగుకు మారిన పత్తి మొక్కలను సాధారణ స్థాయికి తీసుకురావడానికి మరియు ముంపుకు గురైన పంట త్వరగా కోలుకోవడానికి 19:19:19 లేదా 13–0–45 5–10 గ్రా. మొక్క వయసు బట్టి లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.అధిక వర్షాల వలన, పత్తి మొక్కలకు నేల ద్వారా వ్యాప్తి చెందే వేరుకుళ్ళు లాంటి తెగుళ్ళను నివారించుటకు 3గ్రా. కాపర్–అక్సీ–క్లోరైడ్ లేదా కార్బన్డాజిం 1 గ్రా లేదా 2 గ్రా. కార్బెండజిమ్ ం మ్యాంకోజేబ్ శిలీంద్రనాశక మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్టు వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.నేల ఆరగానే వీలైనంత త్వరగా, అంతర కృషి చేయడం ద్వారా భూమిలో తేమ తగ్గి మొక్కలు త్వరగా కోలుకుంటాయి.పత్తిలో రసం పీల్చే పురుగులు గమనించినట్లయితే అవసరాన్ని బట్టి మోనోక్రోటోఫాస్ 1.6 మి. లి లేదా ఫిప్రోనెల్ 2మి.లి లేదా ఇమిడక్లో ప్రిడ్ 0.25 మి .లి లేదా ఏసిఫేట్ 1.5 గ్రా, లీటర్ నేటికీ కలిపి పిచికారి చేయాలి. ప్రస్తుతం పూత దశలో ఉన్న పత్తిలో గులాబి రంగు పురుగు ఆశించే అవకాశం ఉన్నందున, గమనించడానికి ఎకరానికి 4 లింగాకర్షక బుట్టలు పెట్టి,



తొలి దశలో 1500 పి పి యం, 5 మి.లి, లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.పత్తిలో బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు గమనించినట్లయితే, కాపర్ ఆక్సి క్లోరైడ్ 30 గ్రాం 1 గ్రా ప్లాంటోమైసిన్ లేదా పోషమేసిన్ లేదా స్ట్రేప్టోసైక్లిన్, 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి.పత్తి చేలల్లో వర్షపు నీరు నిలవకుండా నిలిచిన నీటిని సాధ్యమైనంత త్వరగా తీసివేయాలి. అధిక వర్షాలకు పోషకాలు అడుగు పొరల్లోకి వెళ్తాయి కాబట్టి, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు తగ్గిన తరువాత ఎకరాకు 20–25 కిలోల యూరియా, 10 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ఎరువను మొక్కల మొదళ్ళలో 7–10 సెం.మీ దూరంలో పాదులుతీసి రసాయనిక ఎరువులను వేసి మట్టితో కప్పాలి. తద్వారా మొక్కలు సాధారణ స్థాయికి వస్తాయి.అధిక వర్షాలకు పసుపు రంగుకు మారిన పత్తి మొక్కలను సాధారణ స్థాయికి తీసుకురావడానికి మరియు ముంపుకు గురైన పంట త్వరగా కోలుకోవడానికి 19:19:19 లేదా 13–0–45 5–10 గ్రా. మొక్క వయసు బట్టి లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.అధిక వర్షాల వలన, పత్తి మొక్కలకు నేల ద్వారా వ్యాప్తి చెందే వేరుకుళ్ళు లాంటి తెగుళ్ళను నివారించుటకు 3గ్రా. కాపర్–అక్సీ–క్లోరైడ్ లేదా కార్బన్డాజిం 1 గ్రా లేదా 2 గ్రా. కార్బెండజిమ్ ం మ్యాంకోజేబ్ శిలీంద్రనాశక మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్టు వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.నేల ఆరగానే వీలైనంత త్వరగా, అంతర కృషి చేయడం ద్వారా భూమిలో తేమ తగ్గి మొక్కలు త్వరగా కోలుకుంటాయి.పత్తిలో రసం పీల్చే పురుగులు గమనించినట్లయితే అవసరాన్ని బట్టి మోనోక్రోటోఫాస్ 1.6 మి. లి లేదా ఫిప్రోనెల్ 2మి.లి లేదా ఇమిడక్లో ప్రిడ్ 0.25 మి .లి లేదా ఏసిఫేట్ 1.5 గ్రా, లీటర్ నేటికీ కలిపి పిచికారి చేయాలి. ప్రస్తుతం పూత దశలో ఉన్న పత్తిలో గులాబి రంగు పురుగు ఆశించే అవకాశం ఉన్నందున, గమనించడానికి ఎకరానికి 4 లింగాకర్షక బుట్టలు పెట్టి, తొలి దశలో 1500 పి పి యం, 5 మి.లి, లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.పత్తిలో బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు గమనించినట్లయితే, కాపర్ ఆక్సి క్లోరైడ్ 30 గ్రాం 1 గ్రా ప్లాంటోమైసిన్ లేదా పోషమేసిన్ లేదా స్ట్రేప్టోసైక్లిన్, 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి.కావున రైతు లందరూ పైన సూచించిన విధంగా జాగ్రత్తలు పాటించాలని ఆమె అన్నారు.

# అకాల వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంట







### ప్రభుత్వం ఆదుకోవాలని వినతి

### పత్తి పంట నష్టపోయిన రైతు బొమ్మకంటి సైదులు

బోనకల్, సెప్టెంబరు 03, ప్రజాజ్యోతి: రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ఓ రైతు సాగు చేస్తున్న పత్తి పంట నీట మునిగి తీవ్రంగా నష్టపోయిన సంఘటన మండల పరిధిలోని రావినూతల గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రావినూతల గ్రామానికి చెందిన బొమ్మకంటి సైదులు అనే రైతు కి చెందిన సర్వే నెంబర్ 81/ఆ లో సాగు చేసిన నాలుగు ఎకరాల పత్తి పంట బారి వర్షాలకు వాగు ఉధృతికి సుమారు రెండు ఎకరాల పంట నీటిలో మునిగి కొట్టుకొని పోయింది. దానితో పాటు ఇటీవల తన చేనుకి తోలించిన వెయ్యి ట్రిప్పులు చెరువు మట్టి కూడా కొట్టుకొని పోయిందని,వ్యవసాయ శాఖ అధికారులు తన చేనును పరిశీలించి ప్రభుత్వం నుండి సాయం వచ్చేలా చేయాలని రైతు బొమ్మకంటి సైదులు వాపోతున్నాడు. బొమ్మ కంటి సైదులు పొలంతో పాటు వాగు వెంట ఉన్న పలువురి రైతుల పొలాలు కూడా వాగు ఉధృతికి పంట కొట్టుకొని తీవ్రంగా నష్టపడ్డారు.

# రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు...





చింతకాని... సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి: రోడ్డు ప్రమాదంలో భార్యాభర్త లిద్దరూ కు గాయాలు పాలైన సంఘటన మండల పరిధిలోని రామ కృష్ణాపురం శివారులో ధంసలాపురం వాగు దగ్గర మంగళవారం చోటుచేసుకుంది స్థానికులు తెలిపన వివరాలు మేరకు రామకృష్ణాపురం గ్రామానికి చెందిన గుర్రం నాగేశ్వరరావు బిగుర్రం వసంత మంగళవారం ఉదయకాల సమయంలో ఖమ్మం సుతారి పని నిమిత్తం వెళ్లి తిరిగి సాయంత్రం సమయంలో ఇంటికి వస్తుండగా దమ్మలపురం వాగు దగ్గర కు రాగానే ఇటీవలే కురిసిన వరదలు వలన రోడ్డుపై ఒండ్రు మట్టి పేరుకుపోయి ద్విచక్ర వాహనం జారీ కింద పడిపోవటంతో గాయాలు పాలయ్యారని స్థానికులు తెలిపారు ఈ ఘటనలో భార్య గుర్రం వసంత తల వెనుక భాగం బలం గా తగలడం తో పరిస్థితి విషమంగా ఉందని వారు తెలిపారు క్షతగాత్రులను 108 వాహనం ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

# వరద బాధితులకు దుస్తుల పంపిణీ




ఖమ్మం సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి గత మూడు రోజులుగా ఖమ్మం నగరంలో వరదలు కారణంగా ప్రజలు తమ సొంత ఇళ్లను కోల్పోయి కట్టుబట్టలతో రోడ్లపైనే ఇబ్బందులు పడటంతో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొర్లపాటి చిరంజీవి దంసలాపురం, అగ్రహారం కాలనీల బాధితులకు దుస్తులు సరుకులను పంచిపెట్టి వారికి అండగా నిలిచారు.

# చాట్ల సత్యనారాయణ ను సన్మానించిన శ్రీ ఆది జాంబవ సేన ఫ్రెండ్స్ యూత్

### శ్రీ ఆది జాంబవ సేన ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు .విజయ్ కుమార్



కూసుమంచి సెప్టెంబర్03 ప్రజా జ్యోతి: నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాట్ల. సత్యనారాయణ ను మంగళవారం కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీ ఆది జాంబవసేన ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు జిల్లా. విజయ్ కమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం పూల బొకేతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిర్భతతో ప్రజాసేవకు అంకితమైన అహర్నిశలు కృషి చేస్తున్న రాయల నాగేశ్వరరావుకు ఈ పదవి దక్కటం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సత్యం, జిల్లా నాగయ్య, మట్టె లింగయ్య, జిల్లా వీరన్న, పీ.ఎస్. రాము, కొమ్ము ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం పంపిణీ చేసిన తహశీల్దర్



బోనకల్,సెప్టెంబరు 03,ప్రజాజ్యోతి: ముష్టికుంట గ్రామంలో గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు బిసి కాలనీలోని ఇళ్లల్లోకి భారీగా నీరు చేరటం జరిగింది.తహశీల్దారు వారిని దగ్గరుండి సహాయక చర్యలు చేపట్టారు.ప్రభుత్వం నిత్యావసర సరుకుల అందజేయడం జరిగింది.మంగళవారం నిర్వాసితులకు మండల తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ స్థానిక గ్రామస్తులతో కలసి బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మణ్ ఉన్నారు.

## ఖమ్మం వరద బాధితుల సహాయార్థం 10 లక్షల చెక్కును అందజేసిన గ్రానైట్ అసోసియేషన్



ఖమ్మం సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి. వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మరియు ఖమ్మం కమిషనర్ అభిషేక్ అగస్త్యకి మున్నేరు వరద బాదితుల సహాయక చర్యల కోసం ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్ వారు 10లక్షల చెక్కును విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరావు,సాధు రమేష్ రెడ్డి, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పలపాటి వెంకటరమణ,నల్ల శ్రీనివాస్ రెడ్డి,దొడ్డ రాకేష్,నున్న నాగేశ్వరరావు రియాజ్,వాసు తదితరులు పాల్గొన్నారు..

## ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి పువ్వాడతో కలిసి పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు



ఖమ్మం సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి. : బీఆర్ ఎస్ ప్రముఖులపై దాడికి పాల్పడిన అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవలసిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, బానోతు మదన్ లాల్, మాజీ జేడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ తదితరులు ఖమ్మం నగర పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కు ఫిర్యాదు చేశారు.మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గుంటకండ్ల జగదీష్ రెడ్డి,సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావులు మున్నేరు ముంపు బాధితులను పరామర్శిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు రాళ్లతో దాడికి దిగడంతో సంతోష్ రెడ్డి అనే బీఆర్ఎస్ నాయకుడు తీవ్రంగా గాయపడడాన్ని సీపీ సునీల్ దత్ కు పువ్వాడ అజయ్ కుమార్ వివరించారు. దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ బీఆర్ఎస్ ప్రముఖులు సీపీకి వినతిపత్రం సమర్పించారు

# ఆల్లపాడు ఆర్అండ్ బీ రోడ్డుకు మరమ్మత్తులు








### పనులు దగ్గరుండి పర్యవేక్షించిన తహశీల్దార్

### కలకోట పెద్ద చెరువును పరిశీలించిన

### తాహసిల్దార్,ఎన్ఎస్పి డిఈ,ఎస్సై

బోనకల్,సెప్టెంబర్ 03, ప్రజాజ్యోతి:గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షానికి వాగులు వంకలు పొంగి పొర్లిపోవడంతో పలు రోడ్లు కోతకు గురైయ్యాయి.వర్షాల కారణంగా కొట్టుకుపోయిన ఆల్లపాడు ఆర్ అండ్ బీ రోడ్డును తహశీల్దర్ పున్నం చందర్ ఎస్ఐ తో కలిసి సంద ర్శించి మరమ్మతుల పనులు చేపట్టారు.మండల పరిధిలో కలకోట పెద్దచెరువు,మోటమర్రి చెరువులు నిండి పెద్ద ఎత్తున పొంగిపొర్లుత ున్నాయి. మోటమర్రి చెరువు వరద తాకిడికి కట్ట తెగిపోగ,కలకోట చెరు వు నిండు కుండలా మారి పోయింది.మంగళవారం మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్,ఇరిగేషన్ డిఇ తమ్మారపు వెంకటేశ్వర్లు ,చెరువుకట్ట అలుగును పరిశీలించారు.అలాగేమండల కేంద్రంలో మహాత్మా జ్యోతిబాపులే వెల్ఫేర్ బాలుర గురుకులాన్ని ప్రిన్సిపాల్ అభ్యర్థన మేరకు ఆర్అండ్ బీ ఏఈ తో కలిసి సందర్శించారు.హాస్టల్ పిల్లల సంక్షేమం కో సం దాదాపు (42) సంవత్సరాల నాటి 3 పాత షెడ్లను కూల్చివేయాల్సి ఉన్నట్లు అధికారులు గుర్తించారు.బిల్డింగ్ అన్ ఫిట్ సర్టిఫికేట్ జారీకి అంచనాకు పంపనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గేదెల కాపరులు,చేపలు పట్టే వారు చెరువుల దగ్గరికి వెళ్ళకూడదని వర్షాల కారణంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుగులోతు లక్ష్మణ్,ఆర్అండ్ బీ ఏఈ, ఎన్ఎస్పి ఏఈఈ కూరపాటి రాజేష్,మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు,పారా వెంకట మోహనరావు,మరీదు బరకయ్య,యంగల రవి,వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం వరద బాధితులకు బి ఆర్ ఎస్ నాయకుల పరామర్శ











### పాల్గొన్న ఎమ్మెల్యేలు హరీష్ రావు జగదీశ్ రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు

ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 3 ప్రజాజ్యోతి. : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్,సబితా ఇంద్రారెడ్డి, గుంటగుండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావులతో కలిసి మున్నేరు ముంపు బాధితులను పరామర్శించారు.బీఆర్ఎస్ ప్రముఖులు మంగళవారం ఉదయం మొదట కరుణగిరి ఎదురుగా సాయికృష్ణ నగర్, రాజీవ్ గృహకల్ప,ఆ తర్వాత వెంకటేశ్వర నగర్,జూబ్లీ క్లబ్ వెనుక ప్రాంతం,బొక్కలగడ్డ తదితర చోట్ల బురద నీళ్లలో కాలినడకన తిరుగుతూ బాధితులను పరామర్శించారు.ఎంపీ రవిచంద్ర సమకూర్చిన నిత్యావసరాల సంచులను బాధితులకు అందించి తమ పార్టీ అండగా ఉంటదని భరోసానిస్తూ పుట్టెడు దుఃఖంతో ఉన్న వారిని ఓదార్చారు,కన్నీళ్లు తుడిచారు. ఉన్నారఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రులు హరీష్ రావు,అజయ్ కుమార్,సబితా ఇంద్రారెడ్డి,జగదీష్ రెడ్డి, మాజీ ఎంపీ నామ తదితర ప్రముఖుల వెంట ఎమ్మెల్సీలు రవీందర్ రావు, శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు కే.పీ.వివేకానంద,పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కందాళ ఉపేందర్ రెడ్డి,భూపాల్ రెడ్డి, జేడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగల రాజేందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్జేసీ కృష్ణ, పగడాల నాగరాజు ,శీలంశెట్టి వీరభద్రం, తోట రామారావు,మాటేటి నాగేశ్వరరావు, తోట వీరభద్రం, గుండ్లపల్లి శేషగిరిరావు తదితరులు ఉన్నారు.

# వరద బాధితుల సహాయక చర్యలపై సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల





పాల్గొన్న జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్, అసిస్టెంట్ కలెక్టర్, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి. ఖమ్మం నగర కార్పోరేషన్ కార్యాలయంలో మున్నేరు వరద బాధితులకు కోసం నిత్యావసర సరుకులు, బట్టలు, దుప్పట్లు అందించేందుకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశం నిర్వహించారు. వరద సహాయక చర్యలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సహాయక చర్యలను ముమ్మరంగా చేపట్టాలన్ని ఆదేశించారు. అదనపు శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేసి బురదను తొలగించాలని సూచించారు. అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్ధవంతగా నిర్వహించాలని తెలిపారు. స్థానిక ప్రజలకు తాగునీరు, భోజనంతో పాటు ప్రత్యేకంగా పాలు అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డి.ఆర్.డి.ఏ, సన్యాసయ్య, రాయల నాగేశ్వరరావు, కమర్తపు మురళీ అధికారులు, తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి















-మొదటిపేజీ తరువాయి

మూడు గంటలకు ఆమె తండ్రి నునావత్ మోతిలాల్ తో కలిసి హైదరాబాద్ విమానాశ్రయానికి బయలుదేరారు ఆ సమయానికి విపరీతమైన వర్షంతో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఆ క్రమంలో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంపురుషోత్తయగూడెం సమీపంలోని ఆకేరువాగు ఉధృతంగా ప్రవహిస్తున్న విషయాన్ని గమనించక త్వరగా వెళ్లాలని ఆత్రుతతో తండ్రీ కూతురు ప్రయాణిస్తున్న కారు వాగు మధ్యలోకి పోయి ఆగిపోవడం వరద ఉధృతికి వారు, వారి కారు కొట్టుకొని పోవటంతో తండ్రి కూతుర్లు మరణించిన సంగతి విదితమే, మృతులైన అశ్విని కుటుంబమాన్ని సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం వారి స్వహాగ్రామము గంగారాం తండ వచ్చి పరామర్శించారు. యువ శాస్త్రవేత్త అశ్విని ఆమె తండ్రి మోతిలాల్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి భరోసా కల్పించారు. దశదిన కర్మ అనంతరం హైదరాబాద్ సీఎంఓ కార్యాలయానికి రావాలని బాధిత కుటుంబ సభ్యులకు తెలిపారు. ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున అందాల్సిన సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా, ఇల్లందు, డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, కోరం కనకయ్య, రామచంద్రనాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ప్రభుత్వ సలహాదారు, వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, రాంరెడ్డి చరణ్ రెడ్డి, బొర్రా రాజశేఖర్, మండలాధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, పగడాల మంజుల, బానోత్ రామ్మూర్తి నాయక్, దుగ్గినేని శ్రీనివాసరావు,మేదరి ధోని, నర్సింగ్ శ్రీనివాసరావు, పెద్ద బోయిన ఉమాశంకర్, సురేందర్ మనియర్, అడ్డగోడ ఐలయ్య, గుగులోతు భీముడు ,ధారావత్ వినోద్, భానోత్ హిరాలాల్, మల్లెల నాగేశ్వరరావు, గూగుల్ శ్రీను నాయక్, ఆంగోత్ ఈశ్వరి నందరాజ్, మేదర్ టోనీ, గుగ్లోత్ నాగవేణి, పప్పుల నిర్మల, మర్సకట్ల రోశయ్య, గ్రామస్తులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇమ్మడి తిరుపతిరావు దమ్మున్న లీడర్

**కారేపల్లి, సెప్టెంబర్ 3, ప్రజా జ్యోతి :**

సింగరేణి మండలంలో ఇమ్మడి తిరుపతిరావు దమ్మున్న లీడర్ అని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డికి పరిచయం చేశారు.ఆదివారం ఆకేరు వాగు ప్రమాదంలో మృతి చెందిన నూనావత్ మోతిలాల్, అశ్విని కుటుంబాన్ని పరామర్శించడానికి సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం సింగరేణి మండలం గంగారం తండాకు రాగా, పొంగులేటి ప్రధాన అనుచరుడు ఇమ్మడి తిరుపతిరావు ఆ కార్యక్రమానికి ముందుగానే హాజరై, అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడుతూ ఇమ్మడి తిరుపతిరావు తో తనకు చాలా ఏళ్లుగా రాజకీయంగా అనుబంధం ఉందని, నమ్మిన వారికి సాయం చేసే గుణం ఉన్న మంచి వ్యక్తి తిరుపతిరావు అని సీఎంకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నవ్వుతూ ఇమ్మడి తిరుపతిరావు రాజకీయాలలో ఇంకా ఎదగాలని తాను ఆశిస్తున్నాను అన్నారు.

## అధైర్యపడకండి..

## ప్రభుత్వం అండగా ఉంటుంది

-మొదటిపేజీ తరువాయి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు వరద నష్టంపై అంచనా వేసి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన వారికి ఇండ్ల స్థానంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు, ప్రత్యామ్నయం పునరావాస కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు గ్రామంలో వరదకు అనేకమందికి చెందిన కోళ్లు గొర్లు, మేకలు తో పాటు కొంతమంది ఇండ్లు కొట్టుకుపోయి అనేక ఇబ్బందులతో సతమతం అవుతున్నారని వారిని అన్ని విధాల ఆదుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ కార్యక్రమంలో భాగంగా స్థానిక వైద్యాధికారి, అధికారులు అందుబాటులో ఉంటూ అనారోగ్య భారీ పడకుండా వైద్య సిబ్బందితో పరీక్షలు నిర్వహించి మందులను అందించాలని తెలిపారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో అసలైన సవాలు ఇప్పుడు ఎదురవుతుందని మానవీయ కోణంలో సహాయ చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, పసిపిల్లలు, దివ్యాంగుల విషయములో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరికొన్ని రోజులు ఇదేవిధంగా అప్రమత్తంగా ఉండాలని, నష్ట పోయిన వారందరిని ఆదుకొంటూ కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా ఉంటు ప్రతీ ఒక్కరూ మళ్లీ సాధారణ జీవితం గడిపేలా వరవేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు తగ్గదంతో వరదలు తగ్గుముఖం పట్టి బురదమయమైన ప్రాంతాలల్లో అంటువ్యాదులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ నాయక్, జెడిఎ విజయలక్ష్మి, తాహసిల్దార్ పీవీ రామకృష్ణ, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఏవో సీతారాం రెడ్డి, ఎంపీ ఓ సూర్యనారాయణ, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రవికుమార్, పంచాయతీ కార్యదర్శి అనూష, రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడా మంగీలాల్ నాయక్, అజ్మీర బాలాజీ నాయక్, గుగులోత్ మోహన్, మాజీ సర్పంచ్ అజ్మీర రవి, పొట్ల కిరణ్, బి సిమ్లా నాయక్, బి కోటి, వివో ఏ ల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల, పోట్ల సూర్యచంద్రం, వేల్పుల సైదులు తదితరులు పాల్గొన్నారు.